అధ్వాన్నంగా రహదారులు...!

విశాలాంధ్ర - రామభద్రపురం: ప్రభుత్వాలు మారుతు న్నాయి పరిపాలించే నాయకులు మారుతున్నారు. అయినా సరే జాతీయ రహదారుల పరిస్థితి మారడం లేదు. ఏ ప్రభుత్వం వచ్చినా ప్రజలకు అది చేస్తాం ఇది చేస్తాం చెప్పడమే తప్ప చేసిందేమీ లేదని పలువురు ఆరోపిస్తున్నారు. రామభద్రపురం నుండి బొబ్బిలి వరకు వెళ్లే జాతీయ రహదారి పరిస్థితి చాలా అధ్వానంగా ఉందని పలువురు వాహన చోదకులు అంటున్నారు. రహదారి గోతులమయంగా ఉండడంతో ప్రమాదాలకు గురవుతున్నామని వాపోతున్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు వద్దు గాని ప్రయాణిం చడానికి మంచి రహదారులు వేయాలని కోరుతున్నారు. ఈ ప్రభుత్వం వచ్చి ఏడాది కావస్తున్నప్పటికీ రహదారుల పనులు తూతూ మంత్రంగానే చేపడుతున్నారు తప్ప పూర్తి పరిష్కారం చేయడం లేదని అంటున్నారు. అలాగే రాజం వెళ్లే రహదారి పరిస్థితి కూడా అధ్వానంగా ఉందని, అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మంచి రోడ్లు వేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరుతున్నారు.

బాలికల భవితకు 'కిషోరి వికాసం'

విశాలాంధ్ర - దత్తిరాజేరు: మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సూపర్వైజర్ శకుంతల ఆధ్వర్యంలో కిషోరి వికాసం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కిషోరి వికాసం సమ్మర్ శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పిడి సుల్తానా రుక్షానా బేగం హాజరయ్యారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గ్రామ వార్డు సచివాలయాలలో ముఖ్యంగా రక్తహీనత, ఎనీమియా బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, ఆహార నియమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, సీడీపీఓ నాగమణి, డీసీపీఓ లక్ష్మి, సూపర్వైజర్ శ్యామలత, ఇందిరా భవాని తదితరులు పాల్గొన్నారు.

భవనాలను ఇలాగే వదిలేస్తారా..!

నిర్మాణం మధ్యలోనే ఆగిపోయిన పలు భవనాలు

విశాలాంధ్ర - జామి: మండల కేంద్రమైన జామిలోని తహశీల్దార్ కార్యాలయం పక్కనే నూతనంగా నిర్మిస్తున్న సచివాలయం, రైతు సేవా కేంద్రం, వెల్‌నెస్ సెంటర్ భవనాలు మధ్యలోనే నిర్మాణాలు ఆగిపోయాయి. వైసీపీ ప్రభుత్వం హయాంలో వీటిని మంజూరు చేయగా ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఈ భవనాలపై నూతన ప్రభుత్వం దృష్టిసారించలేదు. దీంతో మధ్యలో ఆగిపోయిన ఈభవనాలపై ఆశలు సన్నగిల్లుతున్నాయి. ఈ భవనాలను పూర్తి చేస్తారా లేదా శిధిలమైపోతాయా అనే అనుమానం ప్రజలలో కలుగుతుంది. కొత్త ప్రభుత్వం ఆదేశాలు ఇస్తే తాము భవన నిర్మాణాలను పూర్తి చేసి అప్పగిస్తామని కాంట్రాక్టర్లు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

రాజధాని నిర్మాణానికి విరాళం

విశాలాంధ్ర - గుర్ల: మండలంలో జమ్ముపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జమ్ము బంగారునాయుడు మాస్టారు అమరావతి రాజధాని నిర్మాణం కోసం చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకటరావు చేతుల మీదుగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి రూ.70 వేల రూపాయలు చెక్కును శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా కిమిడి కళావెంకటరావు ద్వారా బంగారునాయుడుకు చంద్రబాబు నాయుడు ధన్యవాదములు తెలియజేశారు.

పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి చర్యలు: ఎస్పీ

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: జిల్లా పోలీసు శాఖలో వివిధ హోదాల్లో పని చేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది సమస్యల పరిష్కారానికి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జిల్లా పోలీసు కార్యాలయంలో "పోలీసు వెల్ఫేర్ డే" నిర్వహించి, సిబ్బంది నుండి విజ్ఞాపనలు స్వీకరించి, పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, పోలీసు సంక్షేమానికి ప్రాధాన్యత కల్పిస్తానన్నారు. పోలీసుల వ్యక్తిగత, వృత్తిపరమైన, శాఖాపరమైన సమస్యలను తెలుసుకొని, వారి నుండి విజ్ఞాపనలు స్వీకరించారు. సిబ్బంది విజ్ఞాపనలు పరిశీలించిన జిల్లా ఎస్పీ వాటి పరిష్కారానికి సానుకూలంగా స్పందించారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - తెర్లాం: మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ ఎం.ఉమాలక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో అన్ని శాఖలపై సమీక్ష చేశారు. ముఖ్యంగా వ్యవసాయ శాఖ, ఉపాధి హామీ పథకం, విద్యుత్, వైద్యం, ఐసీడీఎస్ శాఖలపై చర్చించారు. రైస్ కార్డులకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్ స్వర్ణలత తెలియజేశారు. సచివాలయంలో పని చేస్తున్న అగ్రికల్చరల్ అసిస్టెంట్ వెంకటేష్ సరిగా విధులకు హాజరు కావడం లేదని రైతులకు అందుబాటులో ఉండటం లేదని కునయవలస సర్పంచ్ విజయబాబు ఆరోపించారు. దీనిపై ఏవో సునీల్ కుమార్ మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని తెలియజేశారు. ఎస్సై సాగర్ బాబు అధికార పార్టీ కార్య కర్తలకు పెద్దపీట వేస్తూ ప్రతిపక్ష నాయకులను పట్టించుకో కుండా వాళ్ళని హేళన చేస్తూ అవమాన పరుస్తున్నారని పలువురు సర్పంచులు ఆరోపించారు. ఈ కార్య క్రమంలో ఎంపీడీఓ రాంబాబు, తహశీల్దార్ హేమంత్ కుమార్, వైస్ ఎంపీపీలు సత్యనారాయణ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

రహదారి నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

విశాలాంధ్ర - లక్కవరపు కోట: మండలంలోని మల్లీవీడు-గనివాడ లింకు రోడ్డుకు శుక్రవారం ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోళ్ల మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా రోడ్లు నిర్మిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కేబీపీ రాంప్రసాద్, కొత్తవలస ఏఎంసీ చైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు, మాజీ ఎంపీపీ కొల్లి వెంకట రమణమూర్తి, మాజీ జెడ్పీటీసీ సభ్యులు కరెడ్ల ఈశ్వ రరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ సమావేశం

విశాలాంధ్ర - విజయనగరం ఫోర్ట్: జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ విస్తృత స్థాయి సమావేశం స్థానిక గురజాడ స్కూల్లో జరిగింది. సమావేశానికి అధ్యక్షత వహించిన జెవివి జిల్లా అధ్యక్షులు ఇ.ఆనంద్ మాట్లాడుతూ ఈనెల 25న విజయనగరం ఉమ్మడి జిల్లా కమిటీ మహాసభలు జరుగుతున్నాయని జిల్లాలో ఉన్న సభ్యులు, సానుభూతిపరులు, అభిమానులు, జెవివి సభ్యులు హాజరు కావాలని పిలుపునిచ్చారు. జేవీవీ వ్యవస్థాపకులు డాక్టర్ వి.బ్రహ్మా రెడ్డి మాట్లాడుతూ జూలై నెలలో కడప జిల్లాలో జరగబోయే రాష్ట్ర మహాసభలకు సమాయత్తం అవుతున్నా యన్నారు. కడప నుండి వచ్చిన మరో రాష్ట్ర నాయకుడు సుధాకర్ రావు మాట్లాడుతూ రాను రాను మనం మన అమ్మ భాషను మర్చిపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కృష్ణాజి మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువగా నిరక్షరాస్యులు ఉన్నారని వెనుకబడిన జిల్లాగా ఉన్న విజయ నగరం ఉమ్మడి జిల్లా కమిటీ బలోపేతం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సభలో జాతీయ నాయకుడు డాక్టర్ రమేష్ రాజు, గంట్రెడ్డి లక్ష్మణరావు, డాక్టర్ ఏవి రాజశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తదితరులు పాల్గొన్నారు.

మంచి పోషకాహారంతో రక్తహీనత నివారణ

విశాలాంధ్ర - విజయనగరం కంటోన్మెంట్: మంచి పోషకాహారంతో రక్తహీనత నివారించవచ్చని ఐసీడీఎస్ ఏసీడీపీఓ తవిటినాయుడు అన్నారు. కిషోరి వికాసం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బీసీ కాలనీ అంగన్వాడి కేంద్రం పరిధిలో మహిళా సంరక్షణ కార్యదర్శి ప్రసన్న ఆధ్వర్యంలో రక్తహీనతపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు ఆకుకూరలు, పండ్లు బెల్లంతో చేసిన శెనగ చెక్కిలు, నువ్వులు చెక్కిలు తీసుకోవాలని తెలిపారు. రక్త పరీక్ష చేయించుకోవాలన్నారు. ఈచ కార్యక్రమంలో యన్.ఐ.సి ప్రోగ్రాం ఆఫీసర్ రామకోటి, ఐసిడిఎస్ సూపర్వైజర్ అనురాధ, అంగన్వాడీ కార్యకర్తలు రోహిణి, తిరుమల, లక్ష్మీ ప్రదీప పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి



విశాలాంధ్ర - డెంకాడ: మండలంలోని మోదవలస వద్ద గల ఫ్రెష్ ఛాయిస్ వద్ద గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు దుర్మరణం చెందారు. డెంకాడ ఎస్సై ఇచ్చిన సమాచారం ప్రకారం విజయనగరం మండలంలోని రాకోడు గ్రామానికి చెందిన రావాడ వెంకట్రావు (32), గొల్లి సురేష్ (35)లు మోటార్ సైకిల్‌పై విజయనగరం నుండి విశాఖపట్నం వెళుతుండగా మోదవలస వద్ద ఆగి ఉన్న కంటైనర్ లారీని ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై సన్యాసి నాయుడు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

అవగాహన ర్యాలీలు పీహెచ్‌సీలకే పరిమితమా....?

- జిల్లా ఉన్నతాధికారులు ఇలాగే ఆదేశాలు ఇచ్చారా...

విశాలాంధ్ర - వేపాడ: ప్రజా ఆరోగ్యాల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం వైద్యాన్ని ప్రజలకు చేరువ చేసేందుకు అధికంగా ప్రాధాన్యత నిస్తోందని చెబుతోంది. వైద్యానికి కూడా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుంటే అలాంటి ప్రభుత్వ ఆశయాలకు వైద్యాధికారులే తూట్లు పొడుస్తున్నారు. మే 15 జాతీయ డెంగీ దినో త్సవం కాగా దీనికి గాను పలు గ్రామాల్లోని పురవీధుల్లో అవగాహన ర్యాలీలు నిర్వహిం చాల్సి ఉంది. వేపాడ మండలానికి సంబంధించి రెండు ప్రాథమిక వైద్య కేంద్రాలు ఉండగా ఒకటి మండల కేంద్రమైన వేపాడకు చెందిన దైతే రెండవది బోద్దాం గ్రామంలో ఉంది. కేవలం ఈ కేంద్రాల్లో మాత్రమే అదీ కూడా గేటు లోపల అవగాహన ర్యాలీ చేపట్టి మమ అనిపించేశారు... ఫొటోలకు ఫోజులిచ్చి ర్యాలీ పూర్తి చేశారని పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తే బాగుంటుంది కానీ పీహెచ్‌సీలోనే ర్యాలీ చేపట్టడం ఎంత వరకు సమంజసమని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సక్రమంగా విధులు నిర్వహించకుండా ప్రజలకు అవగా హన కల్పించని వైద్యాధికారులపై చర్యలు తీసుకోవాలని మండల వాసులు కోరుతున్నారు. ఈ విషయమై వేపాడ మండల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు డాక్టర్. సంజన, డాక్టర్.శివానీలను వివరణ కోరగా అధికారులు ఇలానే ఆదేశాలు ఇచ్చారని చెప్పడం గమనార్హం. అలాగే డీఎంహెచ్ఓని వివరణ కోరగా ప్రతి పీహెచ్‌సీ పరిధి గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించాలి తప్ప పీహెచ్‌సీ లోపల చేస్తే అవగాహన ఎలా కలుగుతుందని దీనిపై తగు చర్యలు తీసుకుంటామని అన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

ఎన్నికల పరిశీలకులు సేతు మాధవన్

విశాలాంధ్ర - విజయనగరం: సోమవారం జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ఏర్పాట్లను పూర్తి చేయాలని ఎన్నికల పరిశీలకులు, జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ తెలిపారు. బొబ్బిలి మున్సిపల్ చైర్మన్, కొత్తవలస మండల కో ఆప్షన్ మెంబర్, గరివిడి మండలం సారిపల్లి ఉప సర్పంచ్ పదవులకు ఈ నెల 19న ఎన్నికలు జరగనున్న దృష్ట్యా ఆథరైజ్డ్ అధికారులతో జేసీ తన ఛాంబర్‌లో శుక్రవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి అవస రమగు భద్రతా ఏర్పాట్లను, వీడియోగ్రఫీ, వెబ్ కెమెరాల ఏర్పాటు మీడియా కవరేజ్, పార్టీ విప్ అనుసరణ, ఓటింగ్ పద్ధతులు అనుసరించాలని, ఎలాంటి ఉల్లంఘనలు జరగకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సి.ఈ.ఓ సత్యనారాయణ, డి.పి.ఓ వెంకటేశ్వరరావు, బొబ్బిలి మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్‌కు విశేష స్పందన

విశాలాంధ్ర - బొబ్బిలి: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఆర్.వి.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన) నిర్వహించిన ప్రజాదర్బార్‌కు విశేష స్పందన లభించింది. పట్టణం, పలు మండలాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే బేబి నాయన దృష్టికి తీసుకురాగా, సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. సీబీఎం బాలికల పాఠశాలను యదాతథంగా కొనసాగించాలని కోరుతూ విజయనగరం జిల్లా హ్యూమన్ రైట్స్ ఫోరమ్ సభ్యులు ఎమ్మెల్యే బేబీనాయనకి వినతిపత్రం అందజేశారు. పట్టణం ఇందిరమ్మ కాలనీలో ఉంటున్న థెరిసా రూరల్ అండ్ అర్బన్ ఎంపవర్మెంట్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు క్లైవ్ కూపర్ వారి సేవాసంస్థ కార్యాలయం నిర్మించుకొనుటకు ఖాళీ స్థలమును ప్రభుత్వం తరుపున మంజూరు చేయించాలని కోరారు.

20న రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - చీపురుపల్లి: ఈ నెల 20వ తేది మంగళవారం జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలకు సంబంధించి నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని జిల్లా టీడీపీ అధ్యక్షులు డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జున అన్నారు. శుక్రవారం చీపురుపల్లిలో తన నివాసంలోని రక్తదాన శిబిరానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ రక్తదానం చేయటం వలన దాతలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. సమాజ సేవలో టీం తారక్ సభ్యులు బాధ్యతగా వ్యవహరి స్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీం తారక్ సభ్యులు మేకర షణ్ముఖరావు, ఇజ్జాడ అప్పలనాయుడు, నాగలపల్లి నారాయణరావు, మొసలకంటి లక్ష్మణ్ రావు, కుమిలి ప్రసాద్, మణికంఠ సురేష్, భాస్కరరావు, ఆది తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర - శృంగవరపుకోట రూరల్: గిరిజనుల సమస్యలు పరిష్కరించాలని జనసేన ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. జనసేన పార్టీ ఎస్.కోట నియోజకవర్గ సీనియర్ నాయకులు వబ్బిన సన్యాసి నాయుడు నేతృత్వంలో డిప్యూటీ తహశీల్దార్ ఏ.నారాయణ మూర్తి, ఎంపీడీఓ సతీష్‌కు వినతి అందజేశారు. డిసెంబర్లో జరిగిన రేగపుణ్యగిరి గ్రామసభలో కలెక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఇచ్చిన ఆదేశాలు ఇంకా అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం 4 కోట్ల రూపాయల ఉపాధి హామీ నిధులతో 4 కిలోమీటర్ల రోడ్డు మంజూరు చేసినప్పటికీ, కాంట్రాక్టర్లు, పంచాయతీరాజ్ ఇంజనీర్ల నిర్లక్ష్యం వల్ల 40 లక్షల రూపాయల పనులు కూడా ప్రారంభం కాలేదన్నారు. జూన్ లోగా పనులు పూర్తి కాకపోతే ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. గిరిజనుల భూములు సర్వే చేసి పట్టాలు ఇవ్వాలని, హౌసింగ్ స్కీమ్‌లు మంజూరు చేయాలని, మినీ అంగన్వాడీ సెంటర్ ఏర్పాటు చేయాలని వినతిలో కోరారు.

పరిశుభ్రతను పాటిద్దాం - డెంగీ వ్యాధిని తరిమికొడదాం

విశాలాంధ్ర - మెంటాడ: డెంగీ వ్యాధిపై ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి ఇంటితోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మెంటాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ లోక్ ప్రియా అన్నారు. జాతీయ డెంగీ దినోత్సవం సందర్భంగా ఆమె మాట్లాడారు. డెంగ్యూ జ్వరము వలన అధిక జ్వరం, తలనొప్పి, కాళ్లు కండరాల్లో నొప్పి, దద్దుర్లు వంటి ఫ్లూ లాంటి లక్షణాలు ఉంటాయని అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి.కల్పన, సిహెచ్ఓ సత్యనారాయణ, హెచ్‌వి జ్యోతి, యు.డి.సి స్వామి, ల్యాబ్ టెక్నీషియన్ మన్మధరావు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీతంలో 2 (ఎ) బాలికల బెటాలియన్ శిక్షణా క్యాంప్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం కళాశాలలో వార్షిక శిక్షణా శిబిరం ప్రారంభించబడింది. కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ గోపెంద్ర ఈ శిబిరంలో పది రోజులు ఉండటానికి ఏ జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. ఉష్ణోగ్రత ఎక్కువగా ఉన్నందున, ఎక్కువ నీరు త్రాగాలని ఆహారాన్ని వృథా చేయకూడ దన్నారు. పరిశుభ్రతను కొనసాగించాలని, భవిష్యత్తులో యువత అధిక ఎత్తులకు చేరుకోవాలని, దేశం యొక్క అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఆపరేషన్ సింధోర్ గురించి, ప్రతి క్యాడెట్ ఆ కఠినమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నట్లు ఆయన అన్నారు. ఈ శిబిరానికి అవసరమైన అన్ని సౌకర్యాలను అందిస్తున్న సీతం కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. డిప్యూటీ క్యాంప్ కమాండెంట్ కెప్టెన్ మీసాల సత్యవేని, సుబాధర్ మేజర్ బోడ్లే, పర మెస్వర్ సింగ్, అసోసియేట్ ఎన్‌సిసి ఆఫీసర్స్ లెఫ్టినెంట్ మజ్జీ వరలక్ష్మి, మూడవ అధికారి వెంకట రత్నం, లెఫ్టినెంట్ అమృతా, లెఫ్టినెంట్ సునీత, లెఫ్టినెంట్ నాగమణి, మూడవ ఆఫీసర్ తులసి, సంధ్య, పిఐ స్టాఫ్, ఎన్‌సిసి క్యాడెట్లు (విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం) పాల్గొన్నారు.

కార్యకర్తే అధినేత

ప్రజల నుంచి వినతులు స్వీకరణ

విశాలాంధ్ర - భోగాపురం: "కార్యకర్తే అధినేత" కార్యక్రమం ద్వారా ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్, నెల్లిమర్ల టీడీపీ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు పోలిపల్లిలో తన స్వగృహం వద్ద ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. నిర్ణీత గడువులోగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బంగార్రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశం మేరకు ప్రతి శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామన్నారు. సమస్యలను కలెక్టర్ ద్వారా సంబంధిత అధికారులకు తెలియజేసి పరిష్కారం అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించి వారి సమస్యలు తెలుసు కుని, పరిష్కారానికి చర్యలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ పుస్తకాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగం

ఎస్ఎస్ఏ ఏపీసీ డాక్టర్ ఏ.రామారావు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: గ్రంథాలయ పుస్తకాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగమని సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ ఏ.రామారావు అన్నారు. శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాల కళాశాలలకు సంబంధించిన గ్రంథాలయ పుస్తకాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 1,801 పాఠశాల కళాశాలకు సంబంధించి 2,25,362 గ్రంథాలయ పుస్తకాలు జిల్లాకు వచ్చాయన్నారు. పాఠశాలలను తెరవక ముందే వీటిని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. గ్రంథాలయ పుస్తకాలను చదవడం వలన విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కావున విద్యార్థులంతా వీటిని ఉపయోగించుకోవాలన్నారు.

నేరాల నియంత్రణకు చర్యలు: ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర - డెంకాడ: గ్రామస్థాయిలో నేరాల నియంత్రణకు సిసి కెమెరాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఆదేశించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు. డెంకాడలో భోగాపురం సర్కిల్ కార్యాలయం సిఐ ఛాంబర్‌ను ఆయన ప్రారంభించారు. పాత నేరస్థులు, హిస్టరీ షీట్లు కలిగిన వ్యక్తులు, ఒంటరి మహిళలు, శాంతిభద్రతల సమస్యలు ఉత్పన్నమయ్యే అంశాలు గురించి సంపూర్ణ అవగాహన ఉండాల న్నారు. నేర నియంత్రణకు క్షేత్ర స్థాయిలో మహిళా సం రక్షణ పోలీసులు (ఎం.ఎస్.పి.లు), పోలీసు సిబ్బంది నిర్వహించే విధులే క్రియాశీలకమని అన్నారు. అనంతరం పోలీసు స్టేషన్ ప్రాంగణంలో మొక్కలను నాటారు. ఎం.ఎస్.పి.లు తమ పరిధిలో ఉన్న గ్రామా ల్లో నిఘా ఏర్పాటు చేయాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అంశాలు, భూతగాదాలు గురించి కుణ్ణంగా తెలుసుకోవాలని, సమాచారాన్ని ఉన్నతాధి కారులకు సకాలంలో అందించాలన్నారు. ఈ కార్యక్ర మంలో విజయనగరం డీఎస్పీ ఎం.శ్రీనివాసరావు, భోగాపురం రూరల్ సిఐ జి.రామకృష్ణ, ఎస్బీ సిఐలు ఎవి లీలారావు, ఆర్.వి.ఆర్.కే.చౌదరి, ఎస్ఐలు ఎ.సన్యాసి నాయుడు, ఐ.దుర్గా ప్రసాద్, గణేష్, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

దోమల వ్యాప్తి నివారించి..డెంగీని ఓడిద్దాం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: దోమల వ్యాప్తిని నివారించి, డెంగీని ఓడించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎస్.జీవన్ రాణి, విజయనగరం నగర పాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య పిలుపునిచ్చారు. జాతీయ డెంగీ దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరపాలక సంస్థ కార్యాలయం నుండి ర్యాలీ చేపట్టారు. అంతకు ముందు డెంగ్యూ వ్యాప్తి నివారణకై తీసుకోవలసిన జాగ్రత్తలపై మెప్మా రిసోర్స్ పర్సన్ లు, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, ఏఎన్ఎంలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ఎస్. జీవన్ రాణి మాట్లాడుతూ డెంగీ వ్యాధి వైరస్ వల్ల వ్యాప్తి చెందుతుందని అన్నారు. మనిషి నుండి మనిషికి ఏడిస్ ఈజిప్టై దోమల ద్వారా ఈ వ్యాధి సంక్రమిస్తుందని తెలిపారు. కావున దోమల వ్యాప్తిని నివారించుకునేందుకు మూడు విధానాలు పాటించాలని చెప్పారు. పరిశీలించడం, శుభ్రం చేయడం, మూతలు పెట్టడం వంటి విధానాలతో డెంగ్యూ వ్యాధిని కొంతవరకు దూరం చేయవచ్చునని చెప్పారు. కార్యక్రమంలో అదనపు వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. కే.రాణి, సీనియర్ ఎంతనాలజిస్ట్ వరప్రసాద్ రెడ్డి, అసిస్టెంట్ మలేరియా అధికారి డి.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

లారీ ఢీకొని 7ఏళ్ల బాలుడు దుర్మరణం

తుమికాపల్లిలో తీవ్ర విషాదం..

విశాలాంధ్ర - కొత్తవలస: విశాఖపట్నం-అరకు ప్రధాన రహదారి కొత్తవలస మండలంలోని తుమికపల్లి గ్రామం వద్ద ఫైర్ స్టేషన్ ఫైర్ స్టేషన్ సమీపంలో శు క్రవారం ఉదయం లారీ ఢీకొన్న ఘటనలో 7ఏళ్ల బాలుడు దుర్మరణం చెందాడు. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. జగన్నాథం లేఅవుట్లో గల సాయి సంపత్ రెసిడెన్సీ అపార్ట్మెంట్లో వాణికుమారి అనే మహిళ తన ఇద్దరు పిల్లలతో నివాసం ఉంటున్నారు. ఎప్పటిలాగే శుక్రవారం ఉదయం చిన్నారులిద్దరూ మెయిన్ రోడ్డు వద్దనున్న షాపు వద్దకు పాల ప్యాకెట్ కొరకు వెళ్లి రోడ్డు దాటుతుండగా లారీ ఢీకొనడంతో బాలుడు అక్కడికక్కడే మృతి చెందాడు. బాలుడిపై నుంచి లారీ వెళ్లడంతో మృతదేహం నుజ్జునుజ్జయింది. కొత్తవలస సిఐ షణ్ముఖ రావు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతుని తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్

ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్

విశాలాంధ్ర - రాజాం: ప్రజా దర్బార్ ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ అన్నారు. రాజాం టీడీపీ కార్యాలయంలో కార్యకర్తే అధినేత కార్యక్రమం నిర్వహించారు. పార్టీ జెండా మోసే కార్యకర్త గురించి, కార్యకర్త కుటుంబ సంక్షేమం గురించి ఆలోచించిన మొట్ట మొదటి పార్టీ టీడీపీ అని ఎమ్మెల్యే అన్నారు. ఇది ప్రతీ తెలుగుదేశం పార్టీ కార్యకర్త సగర్వంగా చెప్పుకోగల మాట అని అన్నారు. అనంతరం 'ప్రజాదర్బార్' కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. 50కి పైగా వచ్చిన వినతులలో ఎక్కువగా రోడ్లు, కాలువలు, వీధిలైట్లు, రెవెన్యూ సమస్యలపై వినతులు అందినట్లు తెలిపారు. గతంలో ఇచ్చిన వినతులను 90 శాతం వరకు పరిష్కరించామని తెలిపారు. త్వరలో నేడు ఇచ్చిన వినతులను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయ కులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఏపీఈసెట్ 2025 మహారాజా కాలేజ్ ఆఫ్ ఫార్మసీ విద్యార్థుల విజయకేతనం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: స్థానిక మహారాజా ఫార్మసీ కళాశాల విద్యార్థులు మే నెలలో నిర్వహించిన ఏపీ ఈసెట్ ఫలితాలలో ఉత్తమ ర్యాంకులు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రామయ్య తెలిపారు. కళాశాల నుండి 33 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా అందులో 31 మంది అర్హత సాధించారన్నారు. ఇందులో 100 లోపు ర్యాంకులు సాధించిన విద్యార్థులు ఐదుగురు ఉన్నారని తెలిపారు. ఏ.చంద్రిక - 34వ ర్యాంక్, వి.సాయి సోమేశ్వరరావు - 39, కే.నవ్య- 50, జి.నిఖిల్ -73, ఎం. శైలజ- 81 ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులను, విద్యార్థులను అభినందించారు.

వేడి నుంచి ప్రజలకు ఉపశమనం కలిగించేలా చర్యలు

నగర పాలక కమిషనర్ పల్లి నల్లనయ్య

విశాలాంధ్ర - విజయనగరం: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు బీట్ ది హిట్ కార్యక్రమం ద్వారా ఉష్ణతాపం నుండి ప్రజలకు ఉపశమనం కలిగించే పలు రకాల చర్యలను చేపడుతున్నామని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య వెల్లడించారు. శుక్రవారం అనేక ప్రాంతాలలో పక్షుల కోసం మట్టి పాత్రలను ఏర్పాటు చేసామన్నారు. వివిధ ప్రాంతాలలో చెట్లు, భవనాలపైన అవకాశం ఉన్నంతమేరా మట్టి పాత్రలను ఏర్పాటు చేసి వాటిలో పక్షుల కోసం నీటిని సిద్ధం చేశామని చెప్పారు. మనుషులతో పాటు పక్షులకు కూడా ఈ వేసవిలో నీరు ఎంతో అవసరమని అన్నారు. దీని దృష్ట్యా పక్షులకు అవసరమైన తాగునీటిని మట్టి పాత్రల ద్వారా అందిస్తున్నామన్నారు. ప్రజలు కూడా మరింత అవగాహన పెంచుకొని పక్షుల కోసం తమ తమ ఇళ్ల వద్ద మట్టి పాత్రలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పశువుల కోసం కొన్ని ప్రాంతాలలో నీటి తొట్టెలను ఏర్పాటు చేశామన్నారు. అలాగే వాహనచోదకులకు ఇబ్బందులు కలుగకుండా పలు ప్రాంతాలలోని సిగ్నల్ పాయింట్ల వద్ద హరిత కూడళ్ళ పేరిట షెటెడ్ నెట్లను ఏర్పాటు చేసామన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయం డాబాపై ఎకో కూల్ రూఫ్ టెక్నాలజీని వినియోగించి తెల్లని పెయింటింగులను వేయించామని చెప్పారు. ఇలా అనే విధానలు గా బీట్ ది హిట్ కార్యక్రమాలను నిర్వహించుతున్నామని వెల్లడించారు. ప్రజలు కూడా ఉష్ణతాపం నుండి ఉపశమనం పొందేందుకు పలు రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శనివారం స్వర్ణాంధ్ర దివస్ నేపథ్యంలో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో విరివిగా మొక్కలను నాటే కార్యక్రమాన్ని చేపడుతున్నా మన్నారు. ప్రజలు కూడా తమ పరిసర ప్రాంతాలలో మొక్కలను నాటి వాటిని సంరక్షించుకోవాలని చెప్పారు. ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. టెర్రస్ గార్డెన్ (మిద్దె వంట)లను పెంచుకోవాలని చెప్పారు. ఇటువంటి చర్యల ద్వారా వేసవికాలంలో ఉష్ణతాపం నుండి ఉపశమనం కలుగుతుందని అన్నారు.

30 మద్యం సీసాలతో వ్యక్తి అరెస్టు

విశాలాంధ్ర - బొబ్బిలి: మండలం కోమటిపల్లి గ్రామంలో మద్యం అమ్మకాలు జరుగుతున్నాయని స్థానికులు పట్టణ పోలీసు స్టేషన్ సీఐ సతీష్ కుమార్‌కు సమాచారం ఇవ్వగా సమాచారం మేరకు సిబ్బంది హెడ్ కానిస్టేబుల్, సి. హెచ్. నాగేశ్వరరావు తన సిబ్బందితో బొబ్బిలి మండలంలోని, కోమటిపల్లి గ్రామ శివారు ప్రాంతంలో వెలమల లక్ష్మనాయుడు అను వ్యక్తి 30 మద్యం సీసాలతో పట్టుబడ్డాడు. అనంతరం, సదరు వెలమల లక్ష్మీ నాయుడు నీ అదుపులోనికి తీసుకొని, 30 మద్యం సీసాలను సీజ్ చేసి, అతనిపై కేసు నమోదు చేసినట్లు విలేకరులకు తెలిపారు.

జేఎన్‌టీయూజివి విశ్వవిద్యాలయం విద్యార్థికి డాక్టరేట్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ-గురజాడ విశాఖపట్నంకు చెందిన కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధక విద్యార్థి డాక్టర్ భాను మహేష్ ధూపం తన పరిశోధన కోసం పీహెచ్‌డీని అందుకున్నారు. "ఏ ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఆప్టిమైజ్డ్ మెడికల్ ఇమేజ్ రిట్రీవల్ అండ్ క్లాసిఫికేషన్ సిస్టమ్ యూసింగ్ డీప్ లెర్నింగ్" అనే అంశంపై ఆయన నిర్వహించిన పరిశోధన వైద్య రంగంలో కంప్యూటర్-ఎయిడెడ్ డయాగ్నోసిస్ వ్యవస్థలోని మెడికల్ ఇమేజ్ రిట్రీవల్ అండ్ క్లాసిఫికేషన్ సామర్థ్యాన్ని మెరుగుపరచడంపై దృష్టి కేంద్రీకరించింది. డాక్టర్ భాను మహేష్ ధూపం తన పరిశోధనను డాక్టర్ సి హెచ్.బిందు మాధురి, ఐటీ విభాగాధిపతి, ప్రొఫెసర్ డి.రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో విజయవంతంగా పూర్తి చేశారు.

రేణుకా సోలార్ షోరూం ప్రారంభం

పాల్గొన్న ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల

విశాలాంధ్ర - శృంగవరపుకోట రూరల్: శృంగవరపుకోట పట్టణంలో రేణుకా సోలార్ షోరూమ్‌ను శాసనసభ్యురాలు కోళ్ల లలితకుమారి ప్రారంభించారు. సౌరశక్తి వినియోగం ప్రస్తుత పరిస్థితుల్లో కీలకమని, ప్రతి నియోజకవర్గంలో 10,000 మంది వినియోగదారులను లక్ష్యంగా చేసుకున్నారు. ఈ లక్ష్యాన్ని ముందుగా పూర్తి చేయడానికి నియోజకవర్గ ప్రజలు సహకరిం చాలని, ప్రభుత్వం అందించే 78,000 సబ్సిడీని పొందాలని శాసనసభ్యులు లలిత కుమారి కోరారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, విద్యుత్ శాఖ అధికారులు హాజరయ్యారు.

18న కలేకూరి ప్రసాద్ వర్ధంతి

బహుజన కళామండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆతవ ఉదయభాస్కర్

విశాలాంధ్ర - వేపాడ: ప్రజాకవి, సినీ గేయరచయిత, అనువాదకుడు, వక్త, ఉద్యమకారుడు కలేకూరి ప్రసాద్ వర్ధంతి ఈనెల 18న ఘనంగా నిర్వహించడం జరుగుతుందని బహుజన కళామండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆతవ ఉదయభాస్కర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం10 గంటలకు విజయనగరంలో గల జి.ఎస్.ఆర్. హెూటల్ నందు నిర్వహిస్తున్నట్టు ఆతవ ఉదయ భాస్కర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంనకు బహుజన మేధావులు శివశంకర్, గురాన అయ్యలు, ఆదాడ మోహన్‌రావు, గంటాన అప్పారావు తదితరులు పాల్గొంటున్నట్టు తెలిపారు. అలాగే దళిత సాహిత్య ఉద్యమాన్ని ముందుకు నడిపిన కలేకూరి ప్రసాద్‌కి ఘనమైన నివాళులు అర్పించుటకు అందరూ హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బహుజన కళామండలి వారిచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

పట్టణంలో ఘనంగా తిరంగా ర్యాలీ

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపులో భాగంగా శుక్రవారం ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో పట్టణంలో కోట జంక్షన్ నుండి మూడు లాంతర్లు మీదుగా గంటస్తంభం వరకు తిరంగా ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్లో భారత త్రివిధ దళాలు అత్యంత ధైర్య సాహసాలు ప్రదర్శించడం అభినందనీయమన్నారు. మన దేశాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనంతరం పూసపాటి అశోక్ గజపతిరాజు మాట్లాడుతూ ప్రస్తుతం నిర్వహిస్తున్న తిరంగా ర్యాలీలో యువకులతో పాటు వృద్ధులు కూడా పాల్గొనడం అభినందనీయమన్నారు. అనంతరం విజయనగరం ఎంపీ, ఎమ్మెల్యేలు కలి శెట్టి అప్పలనాయుడు పూసపాటి అతిథి గజపతిరాజు మాట్లాడుతూ ఆపరేషన్ సింధూరం ద్వారా పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులకు భారత ప్రభుత్వం తగిన బుద్ధి చెప్పిందన్నారు. దేశం ను కాపాడుకోవాల్సిన బాధ్యత త్రివిధ సైన్యంతో పాటు ప్రతి ఒక్కరిపై ఉందన్నారు ఈ కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ చైర్మన్ పాలవలస యశస్వి, డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జున, బిజెపి జిల్లా అధ్యక్షులు ఉప్పలపాటి రాజేష్ వర్మ తదితర కూటమినేతలు పాల్గొన్నారు.

రసాబసగా సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - డెంకాడ: మండల కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశం రసాభాసంగా సాగింది. డెంకాడ మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు, అధికారులపై గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ప్రోటోకాల్ పాటించటం లేదని పలు కార్యక్రమాలకు మాకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఎంపీపీ, వైస్ ఎంపీపీ, ఎంపీడీవో ఎమ్మార్వో ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. ముందుగా సమావేశంలో అధికారులు వారి వారి శాఖలకు సంబంధించి గ్రామాల్లో జరుగుతున్న పనులను సమావేశంలో శాఖల వారిగా వివరించారు మండల పి ఆర్ జె ఈ జే రమేష్ వారి శాఖకు సంబంధించి వివరణ ఇస్తుండగా పినతాడి వాడ సర్పంచ్ లంక లక్ష్మణరావు కలుగజేసుకుని పినతాడివాడలోని పోలీస్ స్టేషన్ నుండి కాలనీ వరకు నిర్మించిన రోడ్డుకు మరమ్మత్తులకు తనకు ఇంటిమేషన్ ఇవ్వకుండా రోడ్డు వారికి నచ్చినట్లుగా ఒడ్డు పల్లాలుగా వేశారని ప్రశ్నించారు. ఒక సర్పంచ్‌గా నాకు తెలియకుండా పనిచేశారని ఆ రోడ్డు నిర్మించిన పనితీరు బాగాలేదని ఈ విషయమై గ్రామప్రజలు నన్ను నిలదీస్తే నేను గ్రామ సర్పంచ్‌గా ఏమని సమాధానం చెప్పాలని దీనికి సంబంధించిన బిల్లులను పూర్తిగా ఆపేయాలని ఎంపీపీ ఎంపీడీవో ఎంఆర్‌ఓ సమక్షంలోనే తెలియజేశారు. పి ఆర్ జె ఈ జె రమేష్ ప్రశ్నిస్తున్న సమయంలో అక్కివరం సర్పంచ్ కంది కిరణ్ కలుగు చేసుకొని మాట్లాడటంతో వారి ఇరువురు సర్పంచులు

పీహెచ్‌సీలలో జాతీయ డెంగీ దినోత్సవం

విశాలాంధ్ర - వేపాడ: మండలంలోని వేపాడ, బోద్దాం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల్లో వైద్యాధికారుల ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ డెంగ్యూ దినోత్సవం నిర్వహించారు. వేపాడ పీహెచ్సిలో డాక్టర్ సంజన ఆధ్వర్యంలో బోద్దాంలో పీహెచ్ లో డాక్టరు శివాని ఆధ్వర్యంలో జాతీయ డెంగ్యూ దినోత్సవం పురస్కరించుకొని డెంగ్యూ వ్యాధిపై గల లక్షణాలను వాటిని నివారించేందుకు తగు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ ఆంజనేయులు, హెల్త్ సూపర్వైజర్లుమూర్తి, వెంకటరమణ, హెచ్.వి లక్ష్మి, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

డెంగీ వ్యాధిపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - కొత్తవలస: జాతీయ డెంగీ దినోత్సవంలో భాగంగా కొత్తవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యధికారి డాక్టర్ డి.సీతల్ వర్మ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహనా కార్యక్రమం, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యధికారి మాట్లాడుతూ రానున్న 4నెలల కాలంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, వర్షా కాలంలో నీటి నిల్వ వలన దోమలు వ్యాప్తి జరుగుతుందని, దోమలు వలన ప్రధానంగా డెంగీ, మలేరియా, ఫైలేరియా వంటి ప్రమాదకర వ్యాధులు సంక్రమిస్తాయని తెలిపారు. మంచినీటిలో పుట్టే దోమల వలన డెంగు వ్యాది వస్తుంది కాబట్టి ఇంటి ఆవరణలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, దోమలు వ్యాప్తిని అరికట్టాలని, దోమ తెరలు వాడాలని, ఇంటి కిటికీలకు దోమతెరలు కట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెూమియో వైద్యులు డాక్టర్ తిరుపతిరావు, ఈఓ సన్యాసినాయుడు, హెచ్.వి నిర్మల, హెచ్.ఎస్ సూరిదేముడు, సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

డెంగ్యూ పై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర -లక్కవరపుకోట: మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ బి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం సిబ్బందితో డెంగ్యూ వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ డెంగ్యూను పరిశీలించండి మూతలు పెట్టండి, పరిశుభ్రత పాటించండి అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

'ఆపరేషన్ సిందూర్'కు సంఘీభావంగా 'తిరంగా యాత్ర'

విశాలాంధ్ర - రాజాం: "ఆపరేషన్ సిందూర్" విజయవంతం చేసిన భారత సైనిక దళాలకు సంఘీభావంగా మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ ఆధ్వర్యంలో రాజాం తెదేపా కార్యాలయం నుంచి అంబేద్కర్ జంక్షన్ మీదుగా మెయిన్ రోడ్డు జంక్షన్ వరకు భారీ ర్యాలీ చేపట్టిన అనంతరం రాజాం అంబేద్కర్ కూడలి వద్దకు చేరుకొని మానవహారంగా ఏర్పడి ఘనంగా 'తిరంగా యాత్ర' చేసారు. రాజకీయ పార్టీలకు అతీతంగా వ్యాపారవేత్తలు, విద్యా వంతులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, ప్రజలు, విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేట్ ఉద్యోగులు, యువతీ యువకులు స్వచ్ఛందంగా వచ్చి జాతీయ జెండాలు పట్టుకొని పెద్ద సంఖ్యలో తిరంగా యాత్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్తాన్ ఏ మాత్రం భారత్ వైపు కన్నెత్తి చూడకుండా చేసిందన్నారు. దాడులు చేయాలనే ఆలోచన కూడా రాకుండా భారత్ పాకిస్తాన్‌కు తగిన గుణపాఠం చెప్పిందన్నారు. అంతేకాకుండా అంతర్జాతీయ వేదికపై కూడా భారత్ - పాకిస్తాన్ దుశ్చర్యలను బయట పెట్టిందన్నారు. అమాయక ప్రజలపై పాకిస్తాన్ క్రూరంగా వ్యవహరించిన తీరు విధానంను భారత్ ఎప్పటికీ మర్చిపోలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో గురవాన నారాయణరావు, దుప్పలపూడి శ్రీనివాసరావు, లచ్చు బత్తుల కృష్ణమూర్తి, దూబ ధర్మారావు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

డిసిసిబి చైర్మన్‌ని కలిసిన చీపురుపల్లి బ్రాంచ్ మేనేజర్

విశాలాంధ్ర - చీపురుపల్లి: విజయనగరం జిల్లా డీసీసీబీ చైర్మన్‌గా నియమితులైన కిమిడి నాగార్జునని చీపురుపల్లి డీసీసీబీ మేనేజర్ కల్పన కిమిడి నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. బ్రాంచ్ మేనేజర్ కల్పన కిమిడిని శుక్రవారం చీపురుపల్లిలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి డిసిసిబి సిబ్బంది పాల్గొన్నారు.

16 కేజీల గంజాయితో నలుగురు అరెస్టు

విశాలాంధ్ర - కొత్తవలస : కొత్తవలస రైల్వే స్టేషన్ ప్లాట్ ఫామ్ నెంబర్ వన్‌లో నలుగురు వ్యక్తుల నుంచి రెండు బాగుల్లో సుమారు 16కేజీల గంజాయి ప్యాకెట్లను స్వాదీనం చేసుకుని వారిని అరెస్టు చేసినట్లు కొత్తవలస సిఐ షణ్ముఖరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తన సిబ్బందితో రోజు వారి విధుల్లో భాగంగా రైల్వే స్టేషన్ వద్ద నిర్వహించిన తనిఖీల్లో భాగంగా కొత్తవలస రైల్వే స్టేషన్ వద్ద అక్రమంగా గంజాయి తరలిస్తున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేశామన్నారు. విజయవాడ వాంబో కాలనీకి చెందిన జోజి బాబు, శామ్యూల్ జాన్, మణికంఠ, మహేశ్వరరావుగా గుర్తించామన్నారు. వీరు కిరండల్ పాసింజర్ లో ఒరిస్సా దగ్గర పాడువ వెళ్లి అక్కడ 16 కేజీల గంజాయిని కొని... మరలా పాడువా నుంచి కొత్తవలస రైల్వే స్టేషన్లో దిగారని, ఇక్కడనుంచి విజయవాడ గంజాయితో వెళ్లేందుకు ప్రయత్నించగా రైల్వే స్టేషన్లో ఉన్న నలుగురు వ్యక్తులను గంజాయితో సహా అరెస్టు చేసి కేసు నమోదు చేసామని తెలిపారు. గంజాయినీ సీజ్ చేసి విజయనగరం జిఆర్పి స్టేషన్ ఎస్ఐ బాలాజీరావుకు గంజాయితో సహా పట్టుబడిన నలుగురు వ్యక్తులను, 16 కేజీల గంజాయి ప్యాకెట్లను కేసు దర్యాప్తులో భాగంగా అప్పగించామని కొత్తవలస సిఐ షణ్ముఖరావు పేర్కొన్నారు.

జనసేన ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం

విశాలాంధ్ర - చీపురుపల్లి: చీపురుపల్లి జనసేన పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కార్యాలయం వద్ద ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ విసనగిరి శ్రీనివాసరావు మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీపురుపల్లి పట్టణంలో వేసవి వేడిమితో అలమటిస్తున్న ప్రయాణికులకు, ప్రజలకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేపట్టి కాసింత ఉపశమనం కలిగించాలనే ఆలోచనతో తన వంతు సహాయంగా ప్రజల దాహార్తిని తీర్చడానికి ఈ చిన్న సేవ ప్రయత్నం చేయడం చాలా ఆనంద దాయకంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ కార్యకర్తలు, జనసేన వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ స్థాయిలో చాటిచెప్పిన వ్యక్తి ప్రధాని

విశాలాంధ్ర - చీపురుపల్లి: భారతదేశ ఔన్నత్యాన్ని, సమగ్రతను, నైపుణ్యాన్ని, ప్రపంచ స్థాయిలో మరొక్కసారి చాటిచెప్పిన వ్యక్తి భారత ప్రధాని నరేంద్ర మోడీ అని చీపురుపల్లి శాసనసభ్యుడు మాజీ మంత్రి తెలుగు దేశంలో అన్ని రాజకీయ పార్టీలుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు కిమిడి కళా వెంకట్రావు అన్నారు. శుక్రవారం సాయంత్రం ఆయన చీపురుపల్లిలో గల తన క్యాంపు కార్యాలయం నందు భారతదేశ ప్ర జా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ ద్వారా ఉగ్రవాదానికి చెక్ పెట్టేందుకు పాకిస్తాన్ తగిన గుణపాఠం చెప్పేందుకు సాహసోపేతం నిర్ణయం తీసుకున్న ప్రధాని నరేంద్ర మోడీ ధైర్య సాహసాలను ప్రశంసంచక తప్పదన్నారు. జాతీయ దేశ భద్రత విషయంలో దేశవ్యాప్తంగా ఉన్న రాజకీయ పార్టీలన్నీ ఏకం కావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పాకిస్తాన్పై ఉగ్రవాదంపై పోరాటంలో దేశంలో అన్ని రాజకీయ పార్టీలు మోడీకి అండగా నిలబడి ఉగ్రవాదం అణిచివేతకు సహకరించారని ఆయన అన్నారు. ఉగ్రవాదాన్ని రూపుమాపేందుకు భారతదేశ త్రివిధ దళాల ధైర్య సాహసాలను, సైనికుల త్యాగాలను ఆయన కొనియాడారు. ఉగ్రవాదుల దాడిలో మన రాష్ట్రానికి చెందిన వ్యక్తి మరణించడంతో మరణించిన వ్యక్తి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం 50 లక్షల రూపాయలు, ఐదు ఎకరాల భూమి, ఇంటి స్థలం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారన్నారు. అలాగే నావికాదల శిక్షణలో ప్రాణాలు కోల్పోయిన చందక గోవింద కుటుంబానికి ఐదు లక్షల రూపాయల పరిహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని ఆయన అన్నారు. ఐదేళ్ల క్రితం మరణించిన చందకు గోవిందు కుటుంబానికి పరిహార మందించడంలో అప్పటి ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించలేదని, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి సారాయి గంజాయి భూ కబ్జాలు దంతాలపై ఉన్న శ్రద్ధ ప్రజా సంక్షేమంపై లేదని అందుకు చందక గోవింద కు పరిహారం అందజేయక పోవడమే ఒక ఉదాహరణ అనే ఆయన అన్నారు. జగన్మోహన్ రెడ్డి తనే హెలికాప్టర్ కు రిపేర్లు వచ్చాయని, తెనాలి ఎక్కువగా వచ్చారని చెప్పుకుంటూ జగన్ నాటకానికి తరలింపుతున్నారని ఆయన అన్నారు. అనంతరం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ప్రజల నుంచి పనులు వలు వెనుతులను స్వీకరించి పరిష్కార మునకు సంబంధిత అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రౌతు కామనాయుడు, ధర్నాన రామచంద్రుడు, కోట్ల మోతిలాల్ నాయుడు, పైలా బలరాం , తాడి సన్యాసినాయుడు, వెన్నె సన్యాసినాయుడు, సరే పాక సురేష్ , మహంతి అప్పలనాయుడు, జనసేన పార్టీ చీపురువల్లి నియోజకవర్గ ఇన్చార్జి విసిగిరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వార్డుల్లో మున్సిపల్ కమిషనర్ పర్యటన

విశాలాంధ్ర - బొబ్బిలి: పట్టణంలో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా శానిటరీ ఇన్‌స్పెక్టర్, పర్యావరణ ఇంజనీరు, పబ్లిక్ హెల్త్ మేస్త్రీలు మరియు వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలతో పర్యటన చేశారు. మస్తరు కార్యాలయం, ఎన్టీఆర్ బొమ్మ జంక్షన్, పూల్ బాగ్, జంగాల శివాలయం ఏరియాలలో పర్యటించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి మస్టర్ కార్యాలయానికి హాజరై సిబ్బంది యొక్క హాజరు పట్టికను పరిశీలించారు. జాతీయ డెంగీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. ఎన్టీఆర్ విగ్రహం జంక్షన్ వద్ద ఉన్న కాలువ కూడుకుపోయినట్టుగా గుర్తించి దానిని వెంటనే తొలగించి నీరు పారే విధంగా చేయాలని శానిటరీ ఇన్స్పెక్టర్ మురళికి ఆదేశించారు. అక్కడ ఉన్న వైన్ షాప్ వారు చెత్తలను ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో వేస్తున్నట్టుగా గుర్తించి వారికి నోటీసులు జారీ చేసి జరిమానా విధించాలని ఆదేశించారు. తదుపరి జంగాల శివాలయం వద్ద ఉన్న పురపాలక సంఘానికి చెందిన స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా అక్కడ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

నవధాన్యాలు సాగు - నేల తల్లి బాగు: ఎమ్మెల్యే బేబి నాయన

విశాలాంధ్ర - బొబ్బిలి: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అందులో భాగంగానే రైతు సంక్షేమ కోసం నవ ధాన్యాల సాగు-నేలతల్లి బాగు సంక్షేమ పథకం అమలు చేస్తున్నారని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బేబి నాయన పిలుపునిచ్చారు. శుక్రవారం బొబ్బిలి డివిజన్ వ్యవసాయ శాఖ ఏడిఏ మజ్జి శ్యాంసుందర్ అధ్యక్షతన ఏఎంసీ మార్కెట్ యార్డులో మండలం గొల్లపల్లి యూనిట్ నవధాన్యాలు విత్తనాలు పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బేబి నాయన పాల్గొని 23 రకాలు విత్తనాలు తో 12 కేజీలు ఒక్క కిట్టు చొప్పున ఎమ్మెల్యే బేబి నాయన చేతులు మీదుగా పంపిణీ చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే బేబీ నాయన మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు ఎకరానికి 18 నుండి 30 రకాల విత్తనాలతో 10 నుండి 12 కేజీలు నవధాన్యాలు వేయాలని కోరారు. ఒక్కో రకం విత్తనం ప్రాముఖ్యత గురించి వాటి ఉపయోగం గురించి భూమాత ఆరోగ్యం, నేలలు సారవంతంపై అవగాహన కల్పించారు.

ఎడ్యుకేషన్ సెక్రటరీకి షోకాజ్ నోటీసు

కమిషనర్ రామప్పలనాయుడు

విశాలాంధ్ర - రాజాం: రాజాం మున్సిపాలిటీ పరిధిలోని పొనుగుటివలస సచివాలయం ఎడ్యుకేషన్ సెక్రటరీ ప్రశాంత్ పై వచ్చిన ఆరోపణలపై విచారణ జరుపుతున్నామని, ఆతనికి 'షోకాజ్ నోటీస్' జారీ చేస్తున్నట్టు కమీషనర్ జె. రామప్పలనాయుడు తెలిపారు. సక్రమంగా విధులకు హాజరవ్వడం లేదని, వేళకు రావడం లేదనే విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. అలాగే, సచివాలయంకు వచ్చేవారిపై దురుసుగా ప్రవర్తిస్తున్నట్టు గ్రామస్తులు ఫిర్యాదు చేసారన్నారు. వీటిపై వివరణ కోరుతూ షోకాజ్ నోటీసు జారి చేసామన్నారు. ఆ తరువాత తదుపరి చర్యలు ఉంటాయన్నారు.

ఘనంగా వరసిద్ధి వినాయక వార్షికోత్సవం



విశాలాంధ్ర - నక్కపల్లి: మండలంలో నక్కపల్లి రాజీవ్ నగర్ కాలనీలో వరసిద్ధి వినాయక 13 వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారికి ముందుగా ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు ..వేద పండితులు సత్యదేవ శర్మ ఆధ్వర్యంలో లక్ష్మీ గణపతి హెూమం, అభిషేకం, ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామివారి దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ వార్షికోత్సవంలో భాగంగా భ 3,500 భక్తులకు భారీగా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర -యస్ .రాయవరం : కొరుప్రోలు 132 కెవి సబ్ స్టేషన్ లోనే సాధారణ నిర్వహణ పనుల్లో భాగంగా శనివారం త్రీఫేస్ విద్యుత్ సరఫరా ఉదయం 11:30 నుంచి మధ్యాహ్నం 1:30 నిలిపివేయడం జరుగుతుందని ఈపీడీసీఎల్ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ కొరుప్రోలు సబ్ స్టేషన్ నుంచి కసింకోట మండలం నరసింగాబిల్లి 132 కెవి లైన్ లో నిర్వాణ పనులు కోసం ఎస్ .రాయవరం, ఎలమంచిలి, నక్కపల్లి మండలాల పరిధిలో రెండు దఫాలుగా విద్యుత్ సరఫరా ఉదయం 5 నుంచి 10 గంటల వరకు మధ్యాహ్నం రెండు గంటల నుంచి 6 గంటల మధ్య వరకు త్రీఫేస్ విద్యుత్ సరఫరా ఉంటుందన్నారు.

అన్నదాత సుఖీభవ నమోదుపై పర్యవేక్షణ

విశాలాంధ్ర - కొత్తవలస : కొత్తవలస మండలంలోని మిందివలస, రామచంద్రపురం, దెందేరు తదితర గ్రామాల్లో అన్నదాత సుఖీభవ పథకం కోసం వ్యవసాయ సహాయకులు చేస్తున్న నమోదు వెరిఫికేషన్ కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారిణి కె.మాధురీ శరణ్య శుక్రవారం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకంలో లబ్ధి పొందాలంటే రైతులు ఈ నెల 20వ తేదీ లోపు తమ ల్యాండ్ 1బి, ఆధార్, రేషన్ కార్డులు గ్రామంలో గల రైతు సేవా కేంద్రాలలో గ్రామ వ్యవసాయ సహాయకులకు అందించి తమ వివరాలు నమోదు చేయించుకోవాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో విఏఏ కే.లక్ష్మి,కే.హేమ తదితరులు పాల్గొన్నారు.